క్లుప్తంగా

గంగమ్మతల్లి ఆలయం హుండీ లెక్కింపు



ఆలయ హుండీ ఆదాయాన్ని లెక్కిస్తున్న అధికారులు, ధర్మకర్తలు

చింతకొమ్మదిన్నె : మండలంలోని కొత్తపేట–బుగ్గలేటిపల్లి సమీపంలో వెలసిన గంగమ్మతల్లి ఆలయంలో మంగళవారం హుండీని లెక్కించినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి పి.సురేష్ కుమార్ రెడ్డి, ఆలయ చైర్మన్ బీపీ విశ్వనాథ్‌రెడ్డిలు తెలిపారు. ఆలయ హుండీ ఆదాయం రూ.1,25,266లు వచ్చిందన్నారు. ఇన్‌స్పెక్టర్ జనార్ధన్, ధర్మకర్తలు, దాతలు పాల్గొన్నారు.

నేల కొరిగిన వరి పంట



పుట్లంపల్లె వద్ద నేలకొరిగిన వరి పంట

కమలాపురం : మండల పరిధిలోని పుట్లంపల్లెలో వరి పంట నేల కొరిగింది. సోమవారం కురిసిన ఆకస్మిక వర్షానికి పుట్లంపల్లె గ్రామంలో సాగు చేసిన చేతికందే వరి పంట నేలకొరిగింది. దీంతో రైతులు శివ, శేఖర్‌లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రెండ్రోజుల్లో పంట నూర్పిడులు చేద్దామని అనుకున్నామని, ఇంతలోపే వర్షం వచ్చి మా నోట్లో మట్టి కొట్టిందని వారు విలపిస్తున్నారు. ఏకరా వరి పంట సాగు చేయడానికి రూ.20 వేలు ఖర్చు అయిందని, ప్రభుత్వం స్పందించి ఆర్థికంగా ఆదుకోవాలని బాధిత రైతులు వాపోతున్నారు.

స్పోర్ట్స్ కిట్ల వితరణ

సింహాద్రిపురం : స్థానిక ప్రభుత్వ పాల్‌టెక్నిక్ కళాశాలకు మంగళవారం బెంగుళూరు శ్రీస్కంద ఇంజనీరింగ్ కళాశాల అధ్యాపకులు జె.చంద్రశేఖర్ దాదాపు రూ.25వేలు విలువ చేసే టేబుల్ టెన్నిస్ మరియు బాల్, బ్యాట్స్, వాలీబాల్, జావెలిన్ స్టిక్స్, డిస్కస్ త్రో, ఎయిర్ పంప్ స్పోర్ట్స్ కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాశాల విద్యార్థులకు వీటిని సద్వినియోగం చేసుకుని క్రీడలలో బాగా రాణించాలన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కె.తాతాజీ, విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు మండల కాంప్లెక్స్ కార్యాలయం ప్రారంభం

వీరపునాయునిపల్లె : మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన మండల కాంప్లెక్స్ కార్యాలయాన్ని బుధవారం ఉదయం 10 గంటలకు ప్రారంభించనున్నట్లు మండల అధ్యక్షుడు రఘునాథరెడ్డి తెలిపారు. అలాగే మధ్యాహ్నం 3 గంటలకు ఉరుటూరు 1 సచివాలయంలో నిర్వహించే ఏపీకి జగన్ ఎందుకు కావాలి కార్యక్రమంలో ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి పాల్గొంటారని సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు హాజరుకావాలని ఆయన కోరారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

వేంపల్లె : ఐటీఐ ఫీడర్‌లో మరమ్మతుల కారణంగా బుధవారం విద్యుత్ సరఫరాను నిలిపివేయనున్నట్లు విద్యుత్ శాఖ జేఈ ఎస్.చంద్రశేఖర్ తెలిపారు. స్థానిక పులివెందుల రోడ్డులోని కొత్త కందుల కాంప్లెక్స్, బిజినెస్ ఎల్రక్టానిక్స్, ఎస్ఎన్ఆర్ కల్యాణ మండపం, ఫైర్ స్టేషన్, ఏపీ గురుకుల పాఠశాల తదితర ప్రాంతాలలో ఉదయం 8.30గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు. వినియోగదారులు గమనించి విద్యుత్ సిబ్బందికి సహకరించాలన్నారు.

వైభవంగా అయ్యప్పస్వామి గ్రామోత్సవం



అయ్యప్పస్వామి గ్రామోత్సవం

చెన్నూరు : రామనపల్లి గ్రామంలో మంగళవారం అయ్యప్పస్వామి గ్రామోత్సవం ఆలయ నిర్వాహకులు ఘనంగా నిర్వహించారు. స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు, అలంకరణలతో పాటు మధ్యాహ్నం రెండు గంటలకు గ్రామోత్సవం నిర్వహించారు. మహిళలు దీపాలు వెలిగించి ఆకర్షణగా నిలిచారు. కన్నెస్వాములు స్వామివారి గీతాలతో ఆకట్టుకున్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలతో లబ్ధి



కమలాపురం : సంక్షేమ పథకాల బోర్డును అవిష్కరిస్తున్న ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి



ఎర్రగుంట్లలో వలంటీర్లకు కిట్లు అందజేస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

పులివెందుల టౌన్ : అర్హత గల ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దక్కుతుందని మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం స్థానిక వెంకటాపురంలోని సచివాలయం వద్ద నిర్వహించిన ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్రలో ఇచ్చిన మాట ప్రకారం సంక్షేమ పథకాలను అమలు చేస్తూ అందరి మన్ననలు పొందారన్నారు. అనంతరం రూ.25 కోట్లకు సంబంధించిన సంక్షేమ పథకాల హోర్డింగ్‌ను ప్రారంభించి జెండాను ఆవిష్కరించారు. మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, సివిల్ సప్లయ్ రాష్ట్ర డైరెక్టర్ హాలు గంగాధరరెడ్డి, జేసీఎస్ ఇన్‌చార్జిలు పార్నపల్లె కిశోర్, చంద్రమౌళి, కౌన్సిలర్లు విజయ్‌కుమార్ నాయుడు, ఖాదర్‌బాషా, కోడి రమణ, వెఎస్సార్‌సీపీ నాయకులు వెంకటపతి నాయుడు, అలమూరు రామానాయుడు, హనుమంతు నాయుడు, రమేష్ నాయుడు, శశాంక్ నాయుడు, రామచంద్ర నాయుడు, శంకర్ నాయుడు, కో ఆప్షన్ మెంబర్ చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

వేములలో..

వేముల : నిరుపేదల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని వైఎస్సార్‌సీపీ మండల ఇన్‌చార్జి నాగేళ్ల సాంబశివారెడ్డి, జెడ్పీటీసీ కె.వెంకటబయపురెడ్డి, పీసీబీ రాష్ట్ర డైరెక్టర్ మరకా శివకృష్ణారెడ్డిలు తెలిపారు. నల్లచెరువుపల్లె సచివాలయ పరిధిలో ఏపీకి జగనే ఎందుకు కావాలంటే అనే కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. ఈ నాలుగున్నరేళ్ల కాలంలో ఏ మేరకు లబ్ధి చేకూరిందో ప్రజలకు వివరించాలన్నారు. అనంతరం వలంటీర్లకు కిట్లను పంపిణీ చేసి జెండాను ఆవిష్కరించారు. ఎంపీడీఓ విజయరాఘవరెడ్డి, మండల ఉపాధ్యక్షుడు నరసింహారెడ్డి, భైరవేశ్వర ఆలయ చైర్మన్ రామిరెడ్డి రామసిద్దారెడ్డి, జేసీఎస్ కన్వీనర్ వజ్రా రవీంద్రారెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

వేంపల్లెలో..

వేంపల్లె : రాష్ట్ర ప్రజలకు సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి మెరుగైన పాలన అందిస్తున్నట్లు జెడ్పీటీసీ రవికుమార్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ చంద్రఓబుళరెడ్డి, ఎంపీపీ లక్ష్మీగాయత్రిలు తెలిపారు. పాములూరు గ్రామంలో ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమంలో వారు పాల్గొని ఆయా పథకాలతో లబ్ధిదారుల వివరాలకు సంబంధించిన బోర్డును ఆవిష్కరించి మాట్లాడారు. అలాగే ప్రతి గడపకు వెళ్లి ప్రస్తుత ప్రభుత్వ పాలన, గత ప్రభుత్వాల పాలనపట్ల ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏట సోమశేఖరరెడ్డి, హజ్ హౌస్ కమిటీ రాష్ట్ర డైరెక్టర్ మునీర్, సర్పంచ్‌లు మధు ప్రభాకర్‌రెడ్డి, లక్ష్మీపావని, కన్వీనర్లు రామగంగిరెడ్డి, ప్రతాప్‌రెడ్డి, చంద్ర ఓబుళరెడ్డి, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

లింగాలలో..

లింగాల : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సంక్షేమాభివృద్ధి సాధ్యమని లింగాల ఎంపీపీ రమాదేవి అన్నారు. మురారిచింతల సచివాలయ ఆవరణలో మా నమ్మకం నువ్వే జగన్, ఏపీకి జగనే ఎందుకు కావాలి కార్యక్రమాలలో ఆమె పాల్గొని మాట్లాడారు. అనంతరం వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అమలు చేసిన ప్రభుత్వ పథకాల డిజిటల్ బోర్డును ఆవిష్కరించి గ్రామంలోని ప్రధాన కూడలిలో వైఎస్సార్‌సీపీ జెండాను ఎగురవేశారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ పి.వి.సుబ్బారెడ్డి, వైఎస్సార్‌సీపీ కడప పార్లమెంటరీ కన్వీనర్ సారెడ్డి చంద్రశేఖరరెడ్డి, ఎంపీడీఓ సురేంద్రనాథ్, సర్పంచ్ షాహిరా, ఉప సర్పంచ్ శేఖర్, జేసీఎస్ మండల కన్వీనర్ నాగేంద్రనాథరెడ్డి, వైఎస్సార్‌సీపీ కడప పార్లమెంటరీ కన్వీనర్లు జగన్‌మోహన్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు బాబురెడ్డి, మల్లికార్జునరెడ్డి, రాష్ట్ర డైరెక్టర్లు కాటేశ్వర, నారాయణ, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కర్ణా రమేష్‌కుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చక్రాయపేటలో..

చక్రాయపేట : సంక్షేమ పథకాల అమలులో ముఖ్యమంత్రి జగనన్న ప్రభుత్వం దేశంలోనే రికార్డ్ సృష్టించిందని మండల ఇన్‌చార్జి వైఎస్ కొండారెడ్డి అన్నారు. మండలంలోని నెరుసుపల్లె గ్రామ సచివాలయంలో ఏపీకి జగనన్నే ఎందుకు కావాలి అనే కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు అనేక సంక్షేమ పథకాలను అమలులోకి తెచ్చి ప్రతి కుటుంబానికి అండగా నిలిచాడన్నారు. సర్పంచు వెంకటసుబ్బయ్య, ఎంపీటీసీ సభ్యుడు మోహన్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ రామాంజులరెడ్డి, ఎంపీడీవో శివారెడ్డి, నారాయణరెడ్డి, రమణ పాల్గొన్నారు.

జమ్మలమడుగులో..

జమ్మలమడుగు : సంక్షేమ పరిపాలన ఎలా ఉంటుందో ప్రజలకు ప్రత్యక్షంగా చూపించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని మున్సిపల్ వైస్ చైర్మన్ పోరెడ్డి రామలక్షుమ్మ అన్నారు. పట్టణంలోని పాత బస్టాండ్‌లో ఉన్న 19, 20వ వార్డుల పరిధి ఆంధ్రకు జగనన్నే ఎందుకు కావాలి అనే కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. సింగరయ్య, కౌన్సిలర్ షామీర్, వేణు, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జమ్మలమడుగు రూరల్..

జమ్మలమడుగు రూరల్ (మైలవరం) : చంద్రబాబు చెప్పే మోసపూరిత మాటలను నమ్మవద్దని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన సంక్షేమపథకాలను చూసి ప్రజలు ఆశీర్వదించాలని మైలవరం మండల ఎంపీపీ చేరెడ్డి సావిత్రి అన్నారు. మైలవరం మండలం చిన్నకొమెర్ల గ్రామంలో ఆంధ్రప్రదేశ్‌కు జగనన్న ఎందుకు కావాలి కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. అనంతరం పథకాల బోర్డును, జెండాను ఆమె ఆవిష్కరించారు. ఎంపీటీసీ దేవి, ఎంపీడీఓ రామచంద్రారెడ్డి, మండల కన్వీనర్ మహేశ్వరరెడ్డి, మాజీ మార్కెట్‌యార్డ్ చైర్మన్ శివ గుర్విరెడ్డి, సింగిల్ విండో అధ్యక్షుడు గుర్విరెడ్డి, చేరెడ్డి చెన్నకేశవరెడ్డి, వినయ్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎర్రగుంట్లలో..

ఎర్రగుంట్ల : సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితో అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతోందని, మళ్లీ జగన్ సీఎం అయితే అందరి జీవితాలు బాగుపడుతాయని ఎమ్మెల్యే డాక్టర్ ఎం. సుధీర్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని 8, 9 వార్డులలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎం.హర్షవర్ధన్‌రెడ్డితో కలసి సంక్షేమ పథకాల బోర్డును, పార్టీ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. చంద్రబాబు 2014 ఎన్నికల్లో రైతు రుణాలను మాఫీ, పొదుపు సంఘాల రుణాలు మాఫీ అంటూ 610 హామీలిచ్చి ప్రజలను మోసం చేశాడన్నారు. కౌన్సిలర్ దాసరిలక్ష్మీదేవి, కో–ఆప్షన్ సభ్యులు డి.సూర్యానారాయణరెడ్డి, కమిషనర్ పి. జగన్నాథ్, పార్టీ నాయకులు డి.వెంకటశివారెడ్డి, జెక్కు చెన్నకృష్ణారెడ్డి, డి.గంగాకృష్ణారెడ్డి, కేవీ సుబ్బారెడ్డి, వెంకటలక్షుమ్మ తదితరులు పాల్గొన్నారు. అలాగే పెద్దనపాడు గ్రామంలో జరిగిన జెడ్పీటీసీ తమ్మిశెట్టి బాలయ్య, మండల ఉపాధ్యక్షుడు మోహన్‌రెడ్డి, ఎంపీటీసీ అమరావతి, సర్పంచ్‌లు ధనలక్ష్మి, వాసుదేవరెడ్డి, ఎంపీడీఓ రంతుల్లయ్య వలంటీర్లు ప్రజలు పాల్గొన్నారు.

కమలాపురంలో..

కమలాపురం : రాష్ట్రంలో పేదరిక నిర్మూలనే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యం అని ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి తనయుడు, సీకేదిన్నె జడ్పీటీసీ నరేన్ రామాంజులరెడ్డి తెలిపారు. మంగళవారం ఎర్రగుడిపాడు సచివాలయం పరిధిలో నిర్వహించిన ఏపీకి జగనే ఎందుకు కావాలి కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ సచివాలయ పరిధిలో రూ.25.3 కోట్ల మేరకు సంక్షేమ, అభివృద్ధి పనులు చేశామన్నారు. గతంలో ఎన్నడూ ఇన్ని పథకాలు గాని, అభివృద్ధి పనులు జరగలేదన్నారు. అప్పుడు ఆ బడ్జెట్‌ను ఉపయోగించుకుని టీడీపీ నాయకులు తమ పేదరికాన్ని నిర్మూలించుకున్నారని ఎద్దేవా చేశారు. అనంతరం సంక్షేమ పథకాల బోర్డును, పార్టీ జెండాను ఆవిష్కరించారు. స్టేట్ హార్టికల్చర్ అడ్వైజర్ సంబటూరు ప్రసాద్‌రెడ్డి, మండల కన్వీనర్ ఉత్తమారెడ్డి, డీసీసీబీ జిల్లా ఉపాధ్యక్షుడు రాజుపాళెం సుబ్బారెడ్డి, ఎంపీపీ భారతి, వైస్ ఎంపీపీ చెన్నకేశవరెడ్డి, సర్పంచులు వెంకట లక్షుమ్మ, రాజారెడ్డి, మండల నాయకులు పాల్గొన్నారు.

చెన్నూరులో..

చెన్నూరు : మండలంలోని ఓబులంపల్లెలో నిర్వహించిన జగనన్న ఎందుకు కావాలి కార్యక్రమంలో చింతకొమ్మదిన్నె జెడ్పీటీసీ నరేన్ రామాంజులురెడ్డి పాల్గొని మాట్లాడారు. గ్రామాలలోకి వెళ్లి ఈ నాలుగున్నర సంవత్సరాలలో జరిగిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల గురించి ప్రజలకు తెలపాలని ఆయన పార్టీ నాయకులకు, కార్యకర్తలకు తెలిపారు. చల్లా వెంకటసుబ్బారెడ్డి, చల్లా శివారెడ్డి, మండల కన్వీనర్ జీఎన్ భాస్కర్ రెడ్డి, ఎంపీపీ చీర్ల సురేష్‌యాదవ్, టౌన్ కన్వీనర్ ముదిరెడ్డి సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పెండ్లిమర్రిలో..

పెండ్లిమర్రి : సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి అన్నారు. కొందూరుగ్రామ సచివాలయంలో ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈనాలుగున్నరేళ్లల్లో సీఎం జగన్ అనే సంక్షేమ పథకాలు అమలు చేశారని గుర్తు చేశారు. ఇన్ని మంచి కార్యక్రమాలు చేపట్టిన జగన్‌ను ప్రతి ఒక్కరు ఆదరించాలన్నారు. అనంతరం సంక్షేమ పథకాల వివరాల బోర్డును అవిష్కరించి జెండాను ఎగురవేశారు. జెడ్పీ వైస్ చైర్మన్ బాలయ్య, వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు రమణారెడ్డి, సింగల్ విండో అధ్యక్షుడు నాగేంద్రారెడ్డి, జెసీఎస్ కన్వీనర్ అమర్‌నాథ్‌రెడ్డి, సర్పంచ్ ప్రసాద్, ఎంపీటీసీ శివారెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు నాగిరెడ్డి, రాజారెడ్డి, సుబ్బరామిరెడ్డి, తహసీల్దార్ ఉదయభాస్కర్‌రాజు, ఎంపీడీవో జగన్‌మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.



పులివెందులలో జెండాను ఆవిష్కరిస్తున్న వైఎస్ మనోహర్‌రెడ్డి, తదితరులు



వేముల : జెండాను ఆవిష్కరిస్తున్న మండల ఇన్‌చార్జి, జెడ్పీటీసీ, తదితరులు



వేంపల్లెలో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న జెడ్పీటీసీ తదితరులు



మైలవరం : జెండాను ఆవిష్కరిస్తున్న మండల ఎంపీపీ చేరెడ్డి సావిత్రి



కమలాపురం : సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న నరేన్ రామాంజులరెడ్డి

వీరపునాయునిపల్లెలో..

వీరపునాయునిపల్లె : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన అభివృద్ధిని చూసి ఆశీర్వదించండని కమలాపురం ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి అన్నారు. మండలంలోని యు.రాజుపాలెం గ్రామంలో మండల అధ్యక్షుడు రఘునాథరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఏపీకి జగన్ ఎందుకు కావాలి కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించి పార్టీ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో నాయకులు సుబ్బారెడ్డి, మస్తాన్‌రెడ్డి, నాగిరెడ్డి, వెంకటరామిరెడ్డి, సుదర్శన్‌రెడ్డి, ప్రసాదురెడ్డి, వీరభద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

క్షయవ్యాధి ప్రాణాంతకం కాదు



పౌష్టికాహార కిట్లను అందిస్తున్న డాక్టర్ నిజాముద్దీన్

వేంపల్లె : క్షయ వ్యాధి ప్రాణాంతకం కాదని.. సంపూర్ణ చికిత్స, మంచి ఆహారం తీసుకోవడంవల్ల ఈ వ్యాధిని నిర్మూలించవచ్చునని టీబీ యూనిట్ వైద్యాధికారి డాక్టర్ నిజాముద్దీన్ తెలిపారు. ప్రధానమంత్రి టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రంలో పవర్ గ్రిడ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో టీబీ పేషెంట్లకు పౌష్టికాహార కిట్లను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్షయ వ్యాధిని గుర్తించి మందులతోపాటు సరైన పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. రెండు వారాలకు మించి దగ్గు, జ్వరం, ఆకలి, బరువు తగ్గడం లాంటి లక్షణాలు కనిపిస్తే నిర్లక్ష్యం చేయకుండా వెంటనే దగ్గరలోని పీహెచ్‌సీలలో గళ్ల పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ప్రభుత్వాసుపత్రి మెడికలాఫీసర్ డాక్టర్ మల్లేశ్వరమ్మ, డాక్టర్లు వైద్యనాథ్, రామ్మోహన్, బాల గుర్రప్ప శేఖర్, సీనియర్ అసిస్టెంట్ సుబ్బయ్య, టీబీ సూపర్‌వైజర్లు కుమార్, లక్ష్మీతేజ, ల్యాబ్ టెక్నిషియన్లు విజయ దాస్, శశికళ, రాము నాయక్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా శ్రీగౌరిదేవి అమ్మవారి గ్రామోత్సవం



శ్రీగౌరిదేవి అమ్మవారి గ్రామోత్సవం

వేంపల్లె : స్థానిక బలిజ సంఘం వీధిలో వెలసిన శ్రీగౌరిదేవి అమ్మవారి గ్రామోత్సవం వైభవంగా నిర్వహించినట్లు ఆలయ అధ్యక్షులు నంబూరు కుళ్లాయప్ప, కటిక చంద్రశేఖర్‌లు తెలిపారు. ఆలయంలో గత ఐదు రోజులుగా అమ్మవారిని వివిధ దేవతా మూర్తుల అలంకరణలతో భక్తులకు దర్శనమిచ్చారన్నారు. మంగళవారం రాత్రి 10 గంటలకు ఆర్.శ్రీనివాసులు, వేణుగోపాల్‌ల ఆధ్వర్యంలో గౌరిదేవి అమ్మవారిని పూల తొట్టిలో ప్రత్యేకంగా అలంకరించి బాణా పేల్చుకుంటూ గ్రామోత్సవం నిర్వహించారు. నెల్లూరు వారిచే మొబైల్ ఆర్కెస్ట్రా, వైజాగ్ వారిచే డీజే మ్యూజికల్, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో గౌరవాధ్యక్షుడు కొత్తూరు రెడ్డయ్య, ఉపాధ్యక్షుడు ఎద్దుల రామచంద్ర, ఆరుషేర్ల రంగయ్య, యాడాల రామా, పాలక మండలి సభ్యులు పాల్గొన్నారు.

కెసీ కెనాల్‌కు నీరు విడుదల



నీటిని విడుదల చేస్తున్న అధికారులు

పెద్దముడియం : రెండు నెలల క్రితం కురిసిన కొద్దిపాటి వర్షానికి కెసీ కెనాల్ ఆయకట్టు కింది గ్రామాలైన పెద్దముడియం, సుద్దపల్లె, జంగాలపల్లె, జె.కొట్టాలపల్లె, ఉప్పలూరు గ్రామాల ప్రజలు పలు రకాల పంటలను సాగు చేశారు. ఇటు వర్షం పడక, అటు కెసీ కెనాల్ నుంచి నీరు రాక సాగు చేసిన పంటలు ఎండిపోతుండటంతో కెసీ కెనాల్ నుంచి పెద్దముడియం మండలంలోకి నీటిని వదిలే విధంగా కృషి చేయాలని రైతులు ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డికి దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన ఎమ్మెల్యే పంటలు ఎండిపోతున్న విషయాన్ని నంద్యాల జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకుపోయి నీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలని తెలిపారు. నంద్యాల కలెక్టర్ మంగళవారం లింగందిన్నె గ్రామం వద్ద ఉన్న కెసీ కెనాల్ మూడు షటర్ల ద్వారా నీటని విడుదల చేయించారు. ఎమ్మెల్యే గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

పేద బడుగు వర్గాల విద్యాప్రదాత పూలే



పూలేకు ఘన నివాళి అర్పిస్తున్న విజయలక్ష్మీ


జమ్మలమడుగు : పేద బడుగు వర్గాల విద్యాప్రదాతే కాకుండా మహిళలకు ప్రత్యేక పాఠశాలలు ఏర్పాటు చేసిన సమాజ సేవకుడు మహాత్మజ్యోతిరావు పూలే అని హస్త కళల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ బడిగించల విజయలక్ష్మీ తెలిపారు. మంగళవారం జ్యోతిరావు పూలే 133వ వర్ధంతి పురస్కరించుకుని ఆర్డీఓ కార్యాలయం ఎదుట ఉన్న పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో బడిగించల చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు. అలాగే బీజేపీ మోర్చా దళిత నాయకుడు మేకల ఆంజనేయుల ఆధ్వర్యంలో ఎస్సీ కాలనీలో ఘనంగా పూలే వర్ధంతిని నిర్వహించారు.

ఎర్రగుంట్ల : రాయలసీమ థర్మల్ పవర్ ప్రాజెక్టులో మంగళవారం మహాత్మా జ్యోతిరావ్ పూలే వర్ధంతి సందర్భంగా బీసీ అసోసియేషన్ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆర్టీపీపీలోని పాంటీన్ వద్ద ఉన్న మహాత్మ జ్యోతిరావ్ పూలే విగ్రహానికి ఘనంగా నివాలర్పించారు.

మాల మహానాడు ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

ఎర్రగుంట్ల : ఏపీ రాష్ట్ర మాల మహానాడు 12వ ఆవిర్భవ దినోత్సవ సందర్భంగా మంగళవారం మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు జాకట విజయశేఖర్ ఆదేశాలకు పట్టణంలోని నాలుగురోడ్ల కూడలిలో అంబేడ్కర్ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాలర్పించారు. కార్యక్రమంలో ఏపీ రాష్ట్ర మాల మహానాడు కడప జిల్లా యూత్ అధ్యక్షుడు జాకట దినేష్, జమ్మలమడుగు తాలూకా యూత్ అధ్యక్షుడు దీపక్, ఎర్రగుంట్ల మండల తప్పెట జయరాజు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను నాణ్యతగా చేపట్టాలి



మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ పనులను పరిశీలిస్తున్న వైఎస్ మనోహర్‌రెడ్డి

పులివెందుల టౌన్ : పులివెందుల మోడల్ టౌన్‌లో భాగంగా జరుగుతున్న అభివృద్ధి పనులను నాణ్యతగా నిర్మించాలని మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం పట్టణంలోని మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ పనులను మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డిలతో కలిసి ఆయన పరిశీలించారు. అలాగే భాకరాపురంలో జరుగుతున్న సిమెంటు రోడ్డు పనులు, యూజీడీ పనులను పరిశీలించి పనులు త్వరగా పూర్తయ్యేలా చూడాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ ఇంజనీర్ నిత్యానందరెడ్డి, టౌన్ ప్లానింగ్ అధికారి అజయ్‌కుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

పరామర్శ

పెండ్లిమర్రి : మండలంలోని వెల్లటూరు సర్పంచ్ మస్తాన్‌బీని మంగళవారం ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి పరామర్శించారు. మస్తాన్‌బీకి ఆరోగ్యం బాగాలేక అసుపత్రిలో చికిత్స పొంది ఇంటి వద్ద విశాంత్రి తీసుకుంటోంది. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రామకృష్ణారెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

దేశ పురోభివృద్ధికి ఓటు వజ్రాయుధం

వేంపల్లె : ప్రజాస్వామ్యానికి జీవ నాడి ఓటు.. అది సద్వినియోగంతో ఉజ్వల భవిష్యత్, దేశ పురోభివృద్ధికి వజ్రాయుధం లాంటిదని వేంపల్లె మండల తహసీల్దార్ చంద్రశేఖరరెడ్డి తెలిపారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఓటు నమోదుపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుమూల గ్రామాల్లో నుంచి పట్టణ స్థాయి వరకు మార్పు తీసుకురాగలిగే శక్తి ఓటుకు ఉందన్నారు. అలాగే 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేసుకోవాలని.. ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పించాలన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ యోగాంజనేయులు, వైస్ ప్రిన్సిపాల్ నాగేంద్ర పాల్గొన్నారు.

సిరిబండి ట్రయల్ రన్‌ను పరిశీలించిన కలెక్టర్



నూతన మున్సిపల్ కాంప్లెక్స్ రస్తాపై సిరిబండి ట్రయల్ రన్ దృశ్యం



సిరిబండి ట్రయల్ రన్ కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ విజయరామరాజు, తదితరులు

పులివెందుల టౌన్ : పట్టణంలోని ఆనవాయితీగా అతి ప్రాచీనంగా వస్తున్న గంగమ్మ దేవరకు సంబంధించి సిరిబండి మహోత్సవం సాఫీగా జరిగేందుకు వీలుగా మంగళవారం సిరిబండి ట్రయల్ రన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ విజయరామరాజుతోపాటు ఓఎస్డీ అనిల్‌కుమార్‌రెడ్డి, ఆర్డీఓ వెంకటేశులు, ఇతర అధికారులు పరిశీలించారు. స్థానికంగా అంకాలమ్మ ఆలయం ఎదురుగా నూతనంగా నిర్మించిన మున్సిపల్ కాంప్లెక్స్ భవనాల వద్ద ఏర్పాటు చేసిన రస్తా ఇబ్బందులు ఉన్నాయన్న వదంతులు రావడంతో ఆ రస్తాపై సిరిబండి ట్రయల్ రన్ కలెక్టర్ సమక్షంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన సిరిబండి మహోత్సవానికి ఎటువంటి ఇబ్బందులు ఉండవని తెలిపారు. మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, వైస్ చైర్మన్ హాఫీజ్, మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి, తహసీల్దార్ మాధవ కృష్ణారెడ్డి, గంగమ్మ దేవర కమిటీ సభ్యులు, సంఘ అధ్యక్షుడు గూడూరు గురుప్రసాద్, బలిజ సంఘం నాయకులు యార్వ వెంకటసుబ్బయ్య, కడియాల లక్ష్మీనారాయణ, సోపాల వీరా, మురళి, అంకాలమ్మ ఆలయ చైర్మన్ బ్యాటరీ ప్రసాద్, కౌన్సిలర్లు, సంబంధిత అధికారులు, అన్ని రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

నూతన భవనాలు, స్థల పరిశీలన



అదనపు స్థలాన్ని పరిశీలిస్తున్న తహసీల్దార్ చంద్రశేఖరరెడ్డి, తదితరులు

వేంపల్లె : స్థానిక నూతన ప్రభుత్వ డిగ్రీ కళాశాల నిర్మాణాలను జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం వేంపల్లె తహసీల్దార్ చంద్రశేఖరరెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ యోగాంజనేయులు సందర్శించారు. 10 ఎకరాల విస్తీర్ణంలో నూతన కళాశాల ఏర్పాటు అవుతున్న విషయం విదితమే. కళాశాలలో ఇతర అవసరాల కొరకు అదనపు స్థలం కావాలని జెడ్పీటీసీ రవికుమార్‌రెడ్డి ప్రతిపాదించారు. ఈ మేరకు కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, తహసీల్దార్‌లు సందర్శించి నూతనంగా అదనపు 5 ఎకరాలను పరిశీలించారు. అదనపు స్థలం ద్వారా కళాశాల క్రీడా మైదానం, బాలికల, బాలుర వసతి గృహాలు నిర్మించేందుకు అవకాశం ఉంటుందని వారు అధికారులను కోరారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ నాగేంద్ర, అధ్యాపకులు పాల్గొన్నారు.

డిసెంబర్ 2న మండల సర్వసభ్య సమావేశం

వేంపల్లె : స్థానిక ఎంపీడీఓ కార్యాలయ సభా భవనంలో వేంపల్లె మండల సర్వసభ్య సమావేశం డిసెంబర్ 2వ తేదీన నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ ఎస్.దివిజ ఒక ప్రకటనలో తెలిపారు.

వైద్య–ఆరోగ్యం, తాగునీరు, పారిశుధ్యం, పౌర సరఫరా, వ్యవసాయం, విద్యుత్, విద్య, స్త్రీ మరియు శిశు సంక్షేమం, ఉపాధి హామీ, గృహ నిర్మాణం, వెలుగు, ఉద్యాన వన, రోడ్డు మరియు భవనాలు తదితర శాఖలకు సంబంధించి సమీక్షా సమావేశం ఉంటుందన్నారు. సంబంధిత అన్ని శాఖల అధికారులు పూర్తి సమాచారంతో హాజరు కావాలన్నారు.